

దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-పాడేరు:బాలల సంక్షేమం, సంస్కరణల సేవల శాఖ ఆద్వర్యంలో జువనైల్ జస్టిస్ (పిల్లల రక్షణ, సంరక్షణ) చట్టం 2015, సవరించబడిన చట్టం 2021 ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో కొత్తగా ఏర్పాటు చేయబడ్డ జిల్లాల్లో చైర్పర్సన్లు, మెంబర్లుగా, జువనైల్ జస్టిస్ బోర్డులలలో సోషల్ వర్క్ మెంబర్లుగా సేవలు అందించుటకు గాను అర్హతలు, ఆసక్తి గల అభ్యర్దుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బాలల సంక్షేమ, సంస్కరణల సేవల శాఖ జిల్లా పర్యవేక్షణాధికారి వై.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి అభ్యర్థులు తమ ధరఖాస్తులను నిర్దేశిత ప్రొఫార్మాలో అర్హతలతో అక్టోబర్, 03వ తేదీలోపు విజయవాడలోని ఆ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను స్పీడ్ పోస్ట్ లేదా రిజిస్టర్ పోస్ట్ లో మాత్రమే పంపాలని ఈ మెయిల్స్ ద్వారా పంపిన దరఖాస్తులు లేదా అసంపూర్తి దరఖాస్తులు అంగీకరించబడవని తెలిపారు. 35 నుండి 65 సంవత్సరాల మద్య వయసు కలిగి, అర్హత ఉన్న అభ్యర్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం పరచుకోవాలని ఆయన కోరారు. మరింత సమాచారం నిమిత్తం పోన్: 9666120169 నెంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

సుస్థిర అభివృద్ధికి కృషి చేయండి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ -'ప్రేరణ' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-పాడేరు: నీతి అయోగ్ సూచల మేరకు సుస్థిర అభివృద్ధి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో భాగంగా "ప్రేరణ" పేరుతో గోడ పత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్దిష్ట కార్యక్రమాలు నిర్వహించడానికి పాడేరు, జి.మాడుగుల, చింతపల్లి మండలాలను పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా విద్య, వైద్య, స్త్రీశిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆకాంక్ష జిల్లా సహకార బృందం ప్రాజెక్ట్ మేనేజర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ, గిరిజన జనాభాతో గుర్తించబడిన ఆకాంక్షాత్మక జిల్లాలో జిల్లా ప్రజల ఆకాంక్షల మేరకు "ప్రేరణ" బృందాలు కృషి చేస్తున్నాయని, ఇప్పటికే అంగన్‌వాడీ కేంద్రాలలో సర్వీస్ డెలివరీ, స్టూడెంట్ లెర్నింగ్ అవుట్‌కమ్ ఎంపిక చేసిన మూడు మండలాల పాఠశాలల్లోని ప్రాథమిక భాష, సంఖ్యా కార్యక్రమాలలో పురోగతిని అర్థం చేసుకోవడానికి బేస్‌లైన్ అధ్యయనాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా 3, 4, 5 తరగతుల విద్యార్థుల ప్రామాణిక పఠనం, ప్రాథమిక అంకగణిత నైపుణ్యాలను సాధించడంపై, అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రారంభ బాల్య అభివృద్ధి, విభిన్న సేవలపై దృష్టి పెడుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్, జిల్లా రెవిన్యూ అధికారి పి.అంబేద్కర్, జిల్లా విద్యాశాఖాధికారి సలీం బాష, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జమాల్ బాష, గిరిజన సంక్షేమ ఉప సంచాలకులు కొండల రావు, ఐసిడిఎస్ పిడి ఎన్. సూర్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

పాడేరు: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో రాజవొమ్మంగి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ మంజూరు చేసిన రూ.13.39 లక్షల విలువైన వాహనాన్ని మత్స్యకారుడు ముమ్మన ఆదినారాయణకు శుక్రవారం ఐటిడిఏ కార్యాలయం వద్ద లబ్దిదారునికి అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.5.31 లక్షల రాయితీని ప్రభుత్వం మంజూరు చేస్తుందని చెప్పారు. మిగిలిన రుణాన్ని సకాలంలో బ్యాంకుకు చెల్లించాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సక్రమంగా వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.అభిషేక్, డిఆర్ఓ పి.అంబేద్కర్, ఎల్‌డి ఎంరవితేజ, జిల్లా ఫిషరీస్ అధికారి శ్రీనివాసరావు, ఎఫ్‌డిఓ సిహెచ్ రమేష్ పాల్గొన్నారు.



ప్రేరణ పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్

సచివాలయ పరిధిలో ఎరువులు, విత్తనాలు ఇవ్వాలి

- సిపిఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి కిరణ్

ప్రజాశక్తి- కూనవరం

ఎరువులు. విత్తనాలు అన్ని సచివాలయాల పరిధిలో రైతులకు ఇవ్వాలని సీపీఎం ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ డిమాండ్ చేశారు. సీపీఎం మండల కమిటీ సమావేశం స్థానిక మార్తా శ్రీరామ్మూర్తి భవన్‌లో జిల్లా నాయకులు మేకల నాగేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న కిరణ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సబ్సిడీలు, రుణాలు ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయ పరికరాలు, ఎరువులు అమ్మే వ్యాపారులకు సబ్సిడీలు ఇచ్చే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం ప్రతి సచివాలయంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పాయం సీతారామయ్య, నాయకులు పాయం సత్యనారాయణ, ఆవుల మురళి, బోర్రయ్య, కుంజా రాధ, జ్యోతి, తాళ్లూరి శ్రీనివాసరావు, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ కుల ధ్రువపత్రాలను జారీ చేసిన అధికారులపై

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ప్రజాశక్తి- పాడేరు: నకిలీ ఎస్టీ దృవ పత్రాలు జారీ చేసిన అధికార్లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలనీ ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పి.అప్పల నర్స ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాడేరు ఐ.టి.డి. ఏ వద్ద ఆదివాసీ గిరిజన సంఘం, గిరిజన సమాఖ్య, ఎస్.ఎఫ్ ఐ ఆధ్వర్యం లో మహా ధర్నా ను ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపధ్యక్షుడు ఎల్.సుందర్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన అప్పలనర్స మాట్లాడుతూ, ఆదివాసీల ప్రయోజనాలు రక్షించ వలసిన రెవెన్యూ అధికార్లు అవినీతి, అక్రమాలకు పాల్పడి ఆదివాసీ సమాజానికి ద్రోహం చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ తెగల పేర్లతో రెవెన్యూ అధికారులు విచ్చల విడిగా నకిలీ ఎస్టీ కుల దృవీకరణ పత్రాలు జారీ చేస్తున్నారన్నారు. ఇప్పటికే అరకు, పాడేరు,చింతపల్లి ప్రాంతంలో నకిలీ ఎస్టీ కుల ధవీకరణ పత్రాలు పొందిన వారు ఉద్యోగం, విద్య రంగంలో ఆదివాసీల హక్కులు, రాయితీలు, ప్రోత్సాహకాలు ఆదివాసీల ప్రయోజనాలు పొందుతున్నారని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనేతరులు ఆదివాసి హక్కులకు, చట్టాలకు భంగం కలిగించడమే కాకుండా రాజకీయ నాయకుల అండదండలతో ఏజెన్సీ ప్రాంతంలో పెత్తనం చేస్తున్నారన్నారు. నకిలీ ఎస్టి కుల ధ్రువీకరణ పత్రం పొందినవారు ప్రత్యక్ష రాజకీయాల్లో కూడా పాల్గొంటున్నారని, వాటితోనే ఆగకుండా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న 1/70 చట్టాన్ని దిక్కరించి భూ ఆక్రమణకు పాల్పడుతున్నారన్నారు. కుల ధవీకరణ పత్రాలు మంజూరుకు స్థానిక ఆదివాసీ గ్రామసభ అనుమతి తప్పనిసరి అని ప్రభుత్వ ఉత్తర్వులు పేర్కొన్నా వాటిని రెవెన్యూ అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. ఒరిస్సా రాష్ట్రం, మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీలో స్థిరపడిన వారికి ఆదివాసి కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడంలో అధికారులు ప్రలోబాలకు గురి అవుతున్నారని తెలిపారు.నకిలీ ఆదివాసీ కుల దృవీకరణ పత్రాలు పొందిన వారిని ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడానికి ప్రధాన రాజకీయ పార్టీలు ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. నకిలీ ఎస్టీ కుల ధవీకరణ పత్రం పై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ప్రకటనపై హర్షం వ్యక్తం చేశారు. పిట్టల రమేష్‌కు నకిలీ ఎస్టీ కుల ధవీకరణ పత్రం జారీ చేసిన అరకు వ్యాలీ తహాశీల్దార్‌నే విచారణా అధికారిగా జిల్లా కలెక్టర్ నియమించడం దారుణమన్నారు.గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ విచారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జె.వి.వి జిల్లా కార్యదర్శి జె. ఆనంద్ రావు, ఎస్.ఎఫ్. ఐ జిల్లా కార్యదర్శి పి చిన్నారావు, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులూ టి. కృష్ణారావు, మహిళ సంఘం జిల్లా కార్యదర్శి బిమాలమ్మ, సి.ఐ.టి.యు జిల్లా కార్యవర్గ సభ్యుడు అప్పల కొండపడల్, ఏ.ఐ.టి.యు. సి నాయకులు అమర్, యువజన సంఘం జిల్లా నాయకులూ, విద్యార్థి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజన సంఘం నేత అప్పలనర్స



మాట్లాడుతున్న అప్పలనర్స



వరద నీరు రావడంతో కళకళలాడుతున్న సీలేరు జలాశయం

డొంకరాయి జలాశయం నుంచి 9 వేల క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి-సీలేరు, మోతుగూడెం

సీలేరు కాంప్లెక్స్ పరిధి డొంకరాయి జలాశయం నుంచి మూడు గేట్లు ద్వారా 9000 క్యూసెక్కుల నీటిని దిగు ప్రాంతానికి విడుదల చేస్తున్నట్లు ఏపీ జెన్కో ఇన్‌ఛార్జి ఎస్ఈ సివిల్ వరప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వారం రోజుల నుంచి డొంకరాయి పరిసర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురవడంతో వాగుల ద్వారా డొంకరాయి జలాశయంలోకి ఇన్‌ఫ్లో ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. దీంతో జలాశయానికి ఎటువంటి ముప్పు వాటిల్లకుండా ఏపీ జెన్కో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు డొంకరాయి జలాశయం నుండి గురువారం రాత్రి 7 గంటల నుంచి 4300 క్యూసెక్కుల నీటిని దిగు ప్రాంతానికి విడుదల చేశామని, ఇంకా ఇన్‌ఫ్లో అధికంగా ఉండటంతో 9000 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నామని చెప్పారు. శుక్రవారం సాయంత్రం 5 గంటల సమయానికి 75 టీఎంసీల నీటిని దిగు ప్రాంతానికి విడుదల చేసినట్లు తెలిపారు. పవర్ కెనాల్ నుంచి పోల్లూరు జల విద్యుత్ కేంద్రానికి 2800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుందన్నారు. జోలాపుట్టు జలాశయం నీటి సామర్థ్యం 2750 అడుగులు కాగా ప్రస్తుతం 2725.55 అడుగులు నీటి నిల్వలు, బలిమెల రిజర్వాయర్ 1516 అడుగులు సామర్థ్యం కాగా, ప్రస్తుతం 1481.30 అడుగులు నీటి నిల్వలు, సీలేరు జలాశయం 1360 అడుగులు సామర్థ్యం ఉండగా ప్రస్తుతం 1353.50 అడుగులు నీటి నిల్వలు, డొంకరాయి జలాశయం సామర్థ్యం 1037 అడుగులు కాగా, 1035.90 అడుగులు నీటి నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు.

ఉత్తరాంధ్ర పర్యాటకంపై పోటీలు

ప్రజాశక్తి-పాడేరు: ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకుని ఉత్తరాంధ్ర పర్యాటకంపై వీడియో పోటీలను ఏపీ టూరిజం అథారిటీ (ఏపీటీఏ), ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఏపీటీడీసీ) సంయుక్తంగా వీడియో చిత్రీకరణ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి జి.దాసు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల పరిధిలో పోటీలు జరుగుతాయన్నారు. పర్యాటక ప్రాంతముల విశేషాలు, గొప్పదనాన్ని దేశ, విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా, అబ్బురపరిచేలా మూడు నిమిషాల వ్యవధిలో వీడియోను చిత్రీకరించి పోటీలకు పంపవచ్చుని, ఒక ప్రాంతానికి లేదా వివిధ ప్రాంతాలకు సంబంధించిన వీడియోలు పంపేందుకు అవకాశం ఉందని తెలిపారు. తెలుగు లేదా ఇంగ్లిష్ భాషలో వాయిస్ ఓవర్లు తప్పనిసరిగా ఉండాలని దాసు వివరించారు. వీడియో పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.5 వేలు, మూడో బహుమతిగా రూ.3 వేలు అందజేస్తామన్నారు. ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు వీడియోను అప్లోడ్ చేయాలని పర్యాటక అధికారి సూచించారు.



హాజరైన అధికారులు

పెదబయలులో 'జగనన్నకు చెబుదాం'

ప్రజాశక్తి -పెదబయలు: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో జగనన్నకు చెబుతాం అనే కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి యల్ పూర్ణయ్య, తహసిల్దార్ కృష్ణారావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 94 వివిధ శాఖలకు సంబంధించిన విన్నతులను ప్రజా ప్రతినిధులు, ప్రజలు దగ్గర నుండి స్వీకరించారు. ఎక్కువగా ఇంజనీరింగ్ శాఖ కు సంబంధించి సిసి రోడ్లు, బీటీ రోడ్లు, మంచినీటి సదుపాయం పాఠశాల మరమ్మతులు తదితర వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోండా వరహాలమ్మ , జిల్లా ప్రాదేశిక సభ్యులు కె.బొంజు బాబు, మండల ఉపాధ్యక్షులు కొర్ర. రాజబాబు, స్థానిక సర్పంచ్ పి.మాధవ, స్థానిక ఎంపిటిసి కె. బాంజు బాబు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి హుకుంపేట:- మండలంలోని మఠం పంచాయతి లోని పురాతన శివాలయం మఠం పంచాయతీ లో మత్స్యగుండం లోని మత్స్య లింగేశ్వర స్వామిని శుక్రవారం దేవా ధాయ ధర్మ ధాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ ఎస్. చంద్ర శేఖర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం వద్ద అర్చకులుగా పనిచేస్తున్న స్థానిక గ్రామస్తునికి నెలకి కొంత గౌరవ వేతనం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమం లో దేవా ధాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ చంద్ర తేజ, అర్చక సమాఖ్య అల్లూరి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ పరమ హంస, ఆలయ కమిటీ పెద్దలు టీ.అప్పారావు, ఏం.సూర్య నారాయణ నాయుడు, సభ్యులు ఏం.సింహాచలం నాయుడు, పీ.మత్స్య కొండబాబు, ఏం.రాంబాబు, ఏ బాలయ్య,సిహెచ్ హరినాథ్, కె.రాంబాబు, ఏం మోహన్ పాల్గొన్నారు.



సత్కరిస్తున్న అధికారులు

బూత్ స్థాయి సర్వే 99 శాతం పూర్తి

రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్

ప్రజాశక్తి-రంపచోడవరం

రంపచోడవరం ఏజెన్సీ 11 మండలాల్లో ఓటర్ జాబితాలో తప్పులు సరి చేయడానికి బూత్ స్థాయిలో అధికారులు చేపట్టిన ఇంటింటి సర్వే 99 శాతం పూర్తయిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6 ద్వారా ఓటర్ల నమోదు కోసం 809 దరఖాస్తులు, ఫారం7 ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగింపునకు 754, ఫారం 8 ద్వారా ఓటర్ జాబితాల్లో పేర్లు తప్పులు, ఫొటోలు సరి చేయుటకు 2,582 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముందు రోజు వరకు ఓటర్ల జాబితాలో ఏమైనా సమస్యలుంటే సంబంధిత ఫారములు ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. ఎన్నికల బూతులు, ఓటర్ కార్డులో తప్పులకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను సబ్ కలెక్టర్ కోరారు. ఇంకా ఎక్కడైనా పోలింగ్ బూతులు ఏర్పాటు అవసరమైతే లిఖిత పూర్వకంగా దరఖాస్తులు సమర్పిస్తే ప్రతిపాదన జిల్లా కలెక్టర్‌కు సమర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్.బోజ్జిరెడ్డి, చిలకల సత్యనారాయణ, ముర్ల కృష్ణారెడ్డి, శుభకృష్ణ దొర, అనంత మోహన్, డిప్యూటీ తహశీల్దారు ఎన్‌వివి.సత్యనారాయణ, సీనియర్ అసిస్టెంట్లు డి.ఇందిరాబాయి, టి.లక్ష్మణ్, మణికంఠ పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శుభం బన్సల్

ఓటమి భయంతోనే జనసేన, టిడిపి కలిసి పోటీ

పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

ప్రజాశక్తి-కొయ్యూరు

ఓటమి భయంతోనే టిడిపి, జనసేన పార్టీలు కలిసి పోటీ చేయడానికి సిద్ధపడుతున్నాయని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. అత్యంత ప్రజాదరణ కలిగిన జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కొనేందుకు దుష్టశక్తులన్నీ కలుస్తున్నాయని ఆమె ఎద్దేవా చేశారు. మండలంలోని అడాకుల పంచాయతీ పరిధిలో కించెలి, బి.కొత్తూరు, కన్నపేట, డి.కొత్తూరు, రామనగర్ గ్రామాలలో శుక్రవాం ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా 220 గడపలను సందర్శించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగన్‌కు పేదవాడి గుండెల్లో ఉన్న ఆదరణను చూసి 40 ఏళ్ల అనుభవం ఉన్న చంద్రబాబు, సినీ గ్లామర్‌తో అత్యంత ఆదరణ ఉందని చెప్పుకుంటున్న పవన్ కళ్యాణ్ భయపడుతున్నారని తెలిపారు. ప్రజల కోసమో, రాష్ట్ర ప్రయోజనాల కోసమో కలిసి పోటీ చేస్తున్నామంటే అర్థం ఉండేదని, ప్రజలకు మేలు చేస్తున్న వ్యక్తిని అణగదొక్కడం కోసం పోటీ చేస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీలు అప్పన వెంకటరమణ, అంబటి నూకాలమ్మ, పిఎసిఎస్ మాజీ చైర్మన్ అప్పన గజ్జయదొర, వైసిపి మండల అధ్యక్షులు జల్లి బాబులు, ఏఎంసీ చైర్మన్ జైతి రాజులమ్మ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, మండల సచివాలయ కో-ఆర్డినేటర్ బండి సుధాకర్, పలువురు వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.భాగ్యలక్ష్మి, వైసిపి నాయకులు



మాట్లాడుతున్న ఎస్ఐ అప్పలరాజు

మండల స్థాయి ఆటల పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-అడ్డతీగల

మండల కేంద్రంలోని జెడ్పి హైస్కూల్‌లో మండల స్థాయి ఆటలు పోటీలను ఎంఈఓ శ్రీనివాస్, హెచ్‌ఎం రామకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సై అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటుగా ఆటలు చాలా ముఖ్యమని తెలిపారు. మానసిక ఉత్సాహం, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తామని చెప్పారు. ఆటల పోటీల్లో ఉన్నత స్థాయికి వెళితే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించుకోవచ్చన్నారు. ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల స్థాయి ఆటల పోటీలకు 14 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారని, ఇక్కడ ప్రతిభ కనవర్చిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఏటిడబ్ల్యుఒ హాసిని, ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం కె.వరప్రసాద్, జెడ్పీ హైస్కూల్ మాజీ చైర్మన్ చోడిశెట్టి సుబ్బారావు, వివిధ పాఠశాలల పీఈటీలు పాల్గొన్నారు.

సీలేరు నదిలో గెలాస్కోపీ చేప లభ్యం

ప్రజాశక్తి -సీలేరు

జీకే వీధి మండలం సీలేరు నదిలో గెలాస్కోపి అనే అరుదైన చేప శుక్రవారం లభ్యమైంది. ఈ చేపలో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయని, పలు ఔషధాలకు ఎంతో దోహదపడుతుందని పలువురు అంటున్నారు. జోలాపుట్, బలిమెల, సీలేరు, డొంకరాయి నదుల్లో ఇవి ఈ చేప చాలా అరుదుగా లభ్యమవుతాయి. స్థానిక అత్తిలి అనే యువకుడు ప్రతిరోజూ సీలేరు నదిలో చేపలు వేటాడుతుంటాడు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం స్థానిక ఇంటెక్ డ్యాం వద్ద వల వేగా గెలాస్కోపి అనే 24 కిలోలు చేప వలకి చిక్కింది. దీంతో ఆ యువకుడు తమ కష్టానికి ఫలితం దక్కిందని ఆనందం వ్యక్తం చేశాడు. ఈ చేపను సీలేరులో కొనుగోలు చేసేందుకు పలువురు ఎగబడగా, చివరికి బాలాజీ లాడ్జి ఓనర్ నక్క జ్ఞానేశ్వర్‌రావు దక్కించుకున్నారు.



భారీ గెలాస్కోపీ చేపను చూపుతున్న అత్తిలి

జాతీయ మహాసభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం నేత సురేంద్ర

ప్రజాశక్తి అరకులోయ రూరల్: తమిళనాడు రాష్ట్రంలో నామ్మక్కల్‌లో దేశవ్యాప్తంగా 15 ఆదివాసీ సంఘాల ప్రతినిధ్యం వహిస్తున్న ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ నాల్గోవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఇటీవల పార్లమెంట్ లో ఆమోదించిన అటవీ సంరక్షణ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా గిరిజనేతరులకు కుల ధ్రువీకరణ రద్దు చేయాలన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో గిరిజనేతర కులలైన బోయ/వాల్మీకిలను గిరిజన జాబితాలో చేర్చ కూడదన్నారు. జీఓ 3కు చట్టబద్దత కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చెప్పారు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదానిలకు అప్పగించిన పవర్ ప్రాజెక్ట్ లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతి రద్దు చేయాలని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రాంతంలో విద్య వైద్యం ఉపాధి తదితర అంశాలపై మూడు రోజుల చర్చిస్తామని తెలిపారు.నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలు షెడ్యూల్ ఏరియాలో కలపాలని తదితర అంశాలపై దేశవ్యాప్తంగా అనేక ఆదివాసీ ప్రాంతంలో ఉన్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు.

శిథిలావస్థలో రహదారులు



పూర్తిగా పాడైన బొడ్డగుంది, చిట్టంపాడు రహదారులు

ప్రజాశక్తి-జి.మాడుగుల: మండలంలో కొక్కిరాపల్లి ప్రధాన రహదారి నుండి లకుళ్ళు, బొడ్డగుంది గ్రామం వరకు రోడ్డు ఇటీవల కాలంలో పూర్తిస్థాయిలో శిథిలమైంది. గ్రామస్తులు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఆ రోడ్డు నిర్మించి సుమారు 15 నెలలు మాత్రమే అవుతుందని, పూర్తిగా శిథిలావస్థకు చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. బొడ్డగుంది అవతల చిట్టంపాడు, వల్లంగుల గ్రామాలకు నూతన నిర్మాణ రోడ్డు పనులు జరుగుతుండడంతో కాంట్రాక్టర్ భారీ లారీలను ఈ రోడ్డుపై నుంచి రాకపోకలు సాగించడంతో పూర్తిగా ధ్వంసం అయిందని తెలిపారు. ఈ విషయంపై డిఈ రవికుమార్, ఏఈ సంతోష్ కుమార్‌ని చరవాణి ద్వారా వివరణ కోరగా..లో కాస్ట్ న్యూ టెక్నాలజీ కింద మెటల్ లేకుండా మట్టి మరియు కెమికల్ కలిపి ఆ రోడ్డు వేయడం జరిగిందన్నారు. రోడ్డు పునరుద్ధరణ పనులు చేపడతామని తెలిపారు

సంతలో మరుగుదొడ్లు నిర్మించాలి

ప్రజాశక్తి- పెదబయలు రూరల్: మండల కేంద్రంలో వారపు సంతలో మరుగుదొడ్లు వెంటనే నిర్మించలని జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఆదివాసి గిరిజన సంఘం నాయకులు బొండా సన్నిబాబు, స్థానిక ఉప సర్పంచ్ బొండా గంగాధరం వినతి పత్రాన్ని మండల పరిషత్ అధికారి ఎల్.పూర్ణయ్య తహశీల్దార్ కృష్ణారావులక అందజేశారు.వారపు సంతకు క్రయవిక్రయాల నిమిత్తం అనేకమంది వ్యాపారస్తులు వస్తుంటారన్నారు. కనీసం మంచినీరు, మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా పోయిపల్లి పంచాయతీకి చెందిన జరిసింగి గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. పాఠశాల భవనం లేక పిల్లలంతా ఎండకు వానకు నానా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి బడి నిండా నీరు చేరటం తో విద్యార్థులంతా నానా ఇబ్బందులకు గురయ్యారన్నారు.

బ్యాంకు లింకేజీ చెక్కు పంపిణీ


ప్రజాశక్తి-పాడేరు: డుంబ్రిగుడ మండలానికి చెందిన 110 స్వయం సహాయ సంఘాలకు రూ.2కోట్ల 50 లక్షల 71 వేల బ్యాంకు లింకేజీ చెక్కును ఐటిడిఏ పి ఓ వి. అభిషేక్ చేతుల మీదగా లబ్దిదారులకు శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో పంపిణీ చేసారు. బ్యాంకు లింకేజీని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిడి వి.మురళి, ఎస్ డిసి వి.వి.ఎస్. శర్మ, ఎల్ డిఎం రవితేజ, వెలుగు సిబ్బంది, స్వయం సహాయ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిఓకు ఘన సన్మానం

ప్రజాశక్తి-పాడేరు : వెలుగు అధికారులు, సిబ్బంది ఐటిడిఏ పిఓ వి. అభిషేక్‌ను ఐటిడిఎలో ఘనంగా సన్మానించారు. గత నెలలో వెలుగు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం 23 జీతాలు పెంచిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిడి వి. మురళి, క్షేత్ర స్థాయి అధికారులు క్రిష్ణారావు, వైకుంఠరావు, రమణి, వి.ఎస్. ప్రసాద్, సత్య వేణి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి- పెదబయలు: మండలం లోని అరడ కోట పంచాయతీ కేంద్రంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే శెట్టి ఫాల్గుణ పాల్గొన్నారు. నెలకు ఒకసారి ప్రతి గ్రామంలో వైద్య బృందం పర్యవేక్షణ చేస్తారన్నారు. వైద్యులు గిరిజనులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ కొర్ర రాజబాబు, వైస్సార్సీపీ మండల కన్వీనర్ కొర్ర కనకరాజు, కూడా అనంతయ్య తదితరులు పాల్గొన్నారు



ఆర్థిక సాయం అందజేస్తున్న డాక్టర్ జమాల్‌ఖాన్

పేద ముస్లిం వధువుకు రూ.లక్ష ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చింతూరు : చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కుంట గ్రామానికి చెందిన ఒక ముస్లిం కుటుంబ వధువు నిఖా (పెళ్లి) ఖర్చుల నిమిత్తం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ లక్ష రూపాయల చెక్కును శుక్రవారం నిమ్మలగూడెంలోని ట్రస్టు కార్యాలయంలో అందజేశారు. అలాగే చింతూరు కాలనీ నుండి జమాత్‌కి వెళ్లి నాలుగు నెలల పాటు అక్కడ ఉండేందుకు నిర్ణయించుకున్న వారి కుటుంబాలకు పోషణ కోసం బియ్యం, కిరాణా, కూరగాయల కోసం కొంత నగదు అందించారు. వాళు తిరిగి వచ్చే వరకు ప్రతి నెలా వారి కుటుంబాలకు కావలసిన సామాన్లు, బియ్యం అందించనున్నట్లు ఈ సందర్భంగా డాక్టర్ జమాల్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్టు ట్రస్టీ ఎమ్‌డి ఇమ్రాన్ ఖాన్, బోర్డు డైరెక్టర్స్ సయ్యద్ సుభాని, ఎండి జావిద్, నాదర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

హుకుంపేటలో సమస్యల తిష్ట!

- తాండవిస్తోన్న అపారిశుధ్యం
- గుక్కెడు తాగునీటికి కటకట
- వెలగని వీధి దీపాలతో అంధకారం



పాఠశాలలోకి చొరబడిన మురుగునీరు



పూడుకుపోయిన కాలువ

ప్రజాశక్తి -హుకుంపేట : హుకుంపేటను పలు సమస్యలు వీడటం లేదు. పంచాయితీకి హెడ్ క్వార్టర్, అల్లూరి జిల్లా కేంద్రానికి అనుకొని వున్న మేజర్ మండలం సమస్యలకు నిలయంగా మారింది.ఇక్కడే ఇలా వుంటే మారుమూల గ్రామాల పరిస్థితి ఇంకెలా వుంటుందో అర్థం చేసుకోవచ్చు. గుక్కెడు తాగునీరు అందడం గగనమే. వీధి దీపాలు వెలగడం కష్టమే. ప్రధానంగా పారిశుధ్య సమస్య తీవ్రంగా వెంటాడుతూనే ఉంది. వర్షం కురిస్తే రోడ్ల మీదనే ఏరులై పారుతోంది. చెత్తా చెదారం కొట్టుకొచ్చి ప్రధాన రహదారి డంపింగ్ యార్డులా మారుతోంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా బాలికల వసతి గృహంలోకి గతవారం వర్షపు నీరు చేరి కాంపౌండ్ వాల్ కూలింది. దీంతో పంచాయితీ అధికారులు అగమేగాలపై పూడుకుపోయిన డ్రైనేజీ, కల్వర్టులో పూడికలను తొలగించి చేతులు దులుపుకున్నారు.

శతకంపట్టు వీధి నుండి నాలుగు రోడ్ల ప్రధాన కూడలి వరకు నిర్మించిన డ్రైనేజీ పూడుక పోవడంతో వర్షపు నీరు వెళ్ళే అవకాశం లేక అదికాస్త రోడ్లపై ఏరులై పారుతోంది. టీచర్స్ కాలనీ లో కాలువల్లో ఎక్కడికక్కడ మురుగు నీరు నిలిచి పోతుంది. దీంతో విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు. సతకంపట్టు డ్రైనేజీ పూడికను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారంపై శ్రద్ధ పెట్టండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ : స్పందనలో 85 అర్జీలు స్వీకరణ

ప్రజాశక్తి-పాడేరు: స్పందనలో స్వీకరించిన అర్జీలు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ జె. శివ శ్రీనివాసు, ఓ అభిషేక్ , డిఆర్ఓ పి.అంబేద్కర్ సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 85 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన స్వీకరించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కొయ్యూరు మండలం శరభన్నపాలెంలో 10 సెంట్ల స్థలాన్ని మంజూరు చేయాలని సంస్థ చైర్మన్ పెదరాజ బాబు, డైరెక్టర్ ఎస్. సత్యనారాయణ వినతిపత్రం సమర్పించారు. పాడేరు మండలం లగిశపల్లి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని చెట్టి క్రాంతి వినతి పత్రం సమర్పించారు.జి.మాడుగుల మండలం చుట్టుమెట్ట గ్రామస్తుడు వంతాల కృష్ణారావు పట్టాదారు పాస్ పుస్తకం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేసారు. హుకుంపేట మండలం మఠం పంచాయితీ ఎం.గన్నేరుపుట్టు గ్రామానికి చెందిన పొంగి క్రిష్ణ చైతన్య సికిల్ సెల్ ఎనిమియా పింఛను కోసం దరఖాస్తు చేసారు. ముంచంగిపట్టు మండలం బంగారుమెట్ట పంచాయత్ రావిడిపుట్టు గ్రామానికి తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు గుర్రం అర్జునరావు, పొంగి గురు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌డిసివివి ఎస్ శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, ఇఇలు డివిఆర్ ఎం.రాజు, కె. వేణుగోపాల్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా క్రిష్ణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా వివిద శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ సుమిత్ కుమార్, ఇతర అధికారులు

వంతెనలు నిర్మించాలి

ముంచంగిపుట్టు: వర్షాల నేపథ్యంలో గిరిజనుల ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ పాడేరు ఐటిడిఏ స్పందనలో ఐటీడీఏ పీవో వి.అభిషేక్ కు వినతులను సమర్పించారు. ఆయన ఐటీడీఏ పీవో తో మాట్లాడుతూ, తుమ్మిడిపుట్టు గడ్డలో వంతెన నిర్మాణాలు చేపట్టాలని, రామ్ములు నుండి లక్ష్మీపురం వరకు తారు రోడ్డు వేసేందుకు దృష్టి సారించాలని కోరారు.ఎ సంగం వలసలో వరద నీటి కోతకు గురైన కల్వర్టును తక్షణమే పునర్నిర్మాణం చేయలన్నారు. కర్లపుదుర్ వద్ద బిడ్జీ నిర్మాణం చేయాలని విన్నవించారు. సుత్తిగూడ ఎంపిపి స్కూల్ లో తరగతి భవనాలు నిర్మించాలన్నారు.

ఇంజినీర్లకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పాడేరు: ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జెసి జె. శివ శ్రీనివాసు, ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ ఇంజనీర్లకు శుభాకాంక్షలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డి.వి.ఆర్ఎం.రాజు, కె. వేణుగోపాల్, పంచాయతీ రాజ్ ఇఇ టి.కొండయ్యపడాల్, పి ఐ యు ఇఇ కె.లావణ్య కుమార్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందర బాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇ ఇ లీలా క్రిష్ణ,పలువురు డి ఇ ఇలు, ఎఇఇలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం పూతరేకులకు భౌగోళిక గుర్తింపు

ధ్రువీకరణ పత్రం అందజేసిన అతిథులు

ప్రజాశక్తి - సబ్బవరం : దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ ఇంటెలెక్చువల్ రైట్స్ ఆధ్వర్యంలో ఆత్రేయపురం పూతరేకులకు భౌగోళిక గుర్తింపు వచ్చేందుకు విశ్వవిద్యాలయ సెంటర్ మూడేళ్లుగా చేసిన కృషి ఫలించినట్టు ఉపకులపతి ప్రొఫెసర్ శ్రీ సుధ తెలిపారు. ఈ సందర్భంగా వర్సిటీలో శుక్రవారం జరిగిన ఓ జాతీయ సదస్సును ఆమె ప్రారంభించారు. ఈ క్రమంలో ఆత్రేయపురం పూతరేకులకు భౌగోళిక గుర్తింపు లభించిన సందర్భంగా ధ్రువీకరణ పత్రాన్ని ఆత్రేయపురం పూతరేకుల ఉత్పత్తిదారుల సంఘం వారికి అందజేశారు. ఈ కార్యక్రమానికి ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ ఎక్స్‌పర్ట్, జెఎన్‌టియు ప్రొఫెసర్ ఉన్నత్ పి.పండిట్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రారంభ కార్యక్రమంలో విసి శ్రీ సుధా మాట్లాడుతూ దేశీయ ఉత్పత్తులు కొన్ని ప్రాంతాల ప్రసిద్ధి అని, వాటిని తయారు చేయడంలో ఆ ప్రాంతవాసులు మాత్రమే నైపుణ్యం ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 30 రకాల ఉత్పత్తులను గుర్తించామని, ఆయా ఉత్పత్తులకు కూడా భౌగోళిక గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని అన్నారు. భౌగోళిక గుర్తింపు తెచ్చే వాటిలో భాగంగా మాడుగుల హల్వాకు పనిచేసేందుకు ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ డిపార్ట్మెంట్ వారితో విశ్వవిద్యాలయం ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భౌగోళిక గుర్తింపు సంస్థ ప్రతినిధి, గవర్నమెంట్ అడ్వకేట్ సంజయ్ గాంధీ, ఎపి ఫుడ్ ప్రాసెసింగ్ డిపార్టుమెంట్ ప్రతినిధి మారుతి, ఆత్రేయపురం పూతరేకులు ఉత్పత్తిదారుల సంఘం ప్రెసిడెంట్ రామరాజు, జి.ప్రసాదరాజు, ఇతర సభ్యులు, మోదకొండమ్మ తల్లి మాడుగుల హల్వా తయారీ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



ధ్రువీకరణ పత్రాన్ని ప్రదర్శిస్తున్న ప్రొఫెసర్ శ్రీసుధ, తదితరులు



బ్రోచర్లను ఇస్తున్న కెకె.రాజు

సమస్యల పరిష్కారానికే గడపగడపకూ..

ప్రజాశక్తి- సీతమ్మధార : సమస్యలను గుర్తించి, పరిష్కరించడమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కెకెరాజు అన్నారు. శుక్రవారం 14వ వార్డు సీతమ్మధార సచివాలయ పరిధిలోని సీతమ్మధార, ఆర్అండ్‌బి క్వార్టర్స్, ఎఎస్ఆర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ కె అనిల్ కుమార్‌రాజుతో కలిసి ఇంటింటా పర్యటించారు. సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. సమస్యలనుఅడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ రాయుడు శ్రీను, నూకరాజు, సత్యనారాయణ, ప్రవీణ్ వర్మ, ఆదిరెడ్డి అప్పారావు, లింగేశ్వరరావు, వరలక్ష్మీ, వీరబాబు, బోగవల్లి గోవింద్, షేక్ బాబ్జి, ఎం.సునీల్, వెంకటేష్, సంతోష్, అశోక్, శ్రావణ్ పాల్గొన్నారు.

సిఎం జగన్‌కు ఘన స్వాగతం, వీడ్కోలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విజయనగరం జిల్లాలో ఒకరోజు పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఉదయం 9:45 గంటలకు ప్రత్యేక విమానంలో విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఘన స్వాగతం లభించింది. ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, సిపి రవి శంకర్, జెసి కెఎస్.విశ్వనాథన్, ఎంపీలు ఎంవివి.సత్యనారాయణ, బి.సత్యవతి, జి.మాధవి, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎపి మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం సిఎం ఇక్కడి నుంచి విజయనగరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఉదయం 10:00 గంటలకు ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి వెళ్లారు. తిరిగి మధ్యాహ్నం 2.20 గంటలకు చేరుకోగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన వీడ్కోలు పలికారు.



జగన్‌కు స్వాగతం పలుకుతున్న మారిటైం బోర్డు ఛైర్మన్ కాయల వెంకటరెడ్డి

అక్రమ అరెస్టులపై నిరసన

ప్రజాశక్తి -పాడేరు: గిరిజన సమాఖ్య నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని పాడేరు ఐటీడీఏ వద్ద శుక్రవారం ఈ సమాఖ్య శ్రేణులు నిరసన ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ, ఆదివాసులు తరతరాలుగా సాగు చేస్తున్న సాగు భూములకు పోడు, సాగు ఆర్వో ఎఫ్ ఆర్ పట్టాలు మంజూరు చేయాలని అన్నమయ్య జిల్లా రాయచోటిలో గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ్ నాయక్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తుంటే అడ్డుకోవడం చాలా దుర్మార్గమైన చర్య అన్నారు. ఆదివాసుల సాగు భూములకు పట్టాలివ్వకుండా అడ్డుకునే హక్కు ఫారెస్ట్ అధికారులకు ఆ హక్కు ఎక్కడుందని, శాంతియుతంగా ధర్నా చేస్తున్న నాయకులను ఫారెస్ట్ అధికారులు అక్రమంగా కేసులు బనాయించి అరెస్టులు చేయడం చాలా దుర్మార్గమని విమర్శించారు. అరెస్ట్ చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆదివాసులు సాగు చేస్తున్న సాగుపోడు భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి సెగ్గె లక్ష్మణరావు, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు డి విమలమ్మ, విమల, మువ్వల లక్ష్మణరావు, కే.చంటిబాబు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అమర్. తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతాలు

ప్రజాశక్తి-పెదబయలు రూరల్ : మండలంలో పెద్దాపుట్టు అంగన్‌వాడి కేంద్రంలో సీమంతాలు శుక్రవారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ సిహెచ్ రవిశంకర్, ఉపాధ్యాయులు చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను వివరించారు. గర్భవతులు ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్త కొండమ,పాల్గొన్నారు,



సీమంతాలు చేస్తున్న నేతలు

నూతన పింఛన్ల పంపిణీ



లబ్ధిదారులతో ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి -అనంతగిరి: అనంతగిరి పంచాయతీ పరిధిలో నూతనంగా మంజూరైన 13 మంది లబ్దిదారులకు పింఛన్లను శుక్రవారం జెడ్పిటిసి దీసరి గంగరాజు, ఎంపిపి నీలవేణి, స్థాక సర్పంచ్ రూతు పంపిణీ చేశారు. స్థానిక సచివాలయంలో శుక్రవారం నూతన పింఛన్లును అందజేశారు. మండలంలో 248 మంది లబ్దిదారులకు నూతన పెన్షన్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

ఆసరా చెక్కు అందజేత

ప్రజాశక్తి-పాడేరు : జిల్లాలో గత మూడు విడతల్లో వైఎస్ఆర్ ఆసరా మంజూరు కాని 60 గ్రూపులకు రూ.1 కోటి 12 లక్షల వైఎస్ఆర్ ఆసరా చెక్కును ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ శుక్రవారం ఆయన కార్యాలయంలో లబ్దిదారులకు పంపిణీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు అందిస్తున్న ఆర్థిక ఆసరాను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని పిఓ సూచించారు. ఈ కార్యక్రమం లో వెలుగు ఎపిడి వి.మురళి, వెలుగు సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్

అదనపు విద్యుత్ ఛార్జీలు రద్దు చేయాలి

ప్రజాశక్తి-చింతూరు : ప్రభుత్వం ప్రజలపై వివిధ పేర్లతో వేస్తున్న అదనపు విద్యుత్ ఛార్జీలను తక్షణమే రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సీసం సురేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అనుసరిస్తున్న కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రజలపై అనేక భారాలు పడుతున్నాయని పేర్కొన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరుగుతుంటే, విద్యుత్ అదనపు ఛార్జీల భారాలు వేస్తుందన్నారు. గతంలో వాడిన విద్యుత్‌పై సర్ ఛార్జీల పేరుతో అదనంగా వసూలు చేయడం దారుణమన్నారు. కార్పొరేట్ సంస్థ అదానికి లాభం చేకూర్చేందుకు కేంద్ర ప్రభుత్వ ఆదేశంతో రాష్ట్ర వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తప్పనిసరి అంటూ ప్రజలపై ఒత్తిడి చేస్తుందని విమర్శించారు. ఈ నూతన విద్యుత్ విధానంపై ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పల్లపు వెంకట్, పోడియం లక్ష్మణ్, కారం సుబ్బారావు, సోడె సూరయ్య, గడ్డల రామయ్య, మడకం లక్ష్మణ్, రామారావు పాల్గొన్నారు.

జెఎల్ఎంలు విధిగా సచివాలయ పరిధిలో విద్యుత్ పనులు చేపట్టాలి

ప్రజాశక్తి-విఆర్.పురం : జూనియర్ లైన్‌మెన్స్ విధిగా సచివాలయ పరిధిలోని విద్యుత్ పనులు చేపట్టాలని ఎంపిపి కారం లక్ష్మి స్పష్టం చేశారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో 8 సచివాలయాలకు ఏడుగురు జూనియర్ లైన్‌మెన్స్ ఉన్నారని, వారికి జీతాలు విద్యుత్ శాఖ నుండి ఇస్తున్నారని తెలిపారు. గ్రామ సచివాలయాల పరిధిలోని విద్యుత్ పనులను వారు చేయకుండా నిరాకరిస్తున్నారని పేర్కొన్నారు. ఇదే విషయంపై ఇటీవల జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో విద్యుత్‌శాఖ అధికారులతో తను, ఎంపిడిఓ స్వయంగా కలిసి మాట్లాడటం జరిగిందని చెప్పారు. దీనికి స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు గ్రామ సచివాలయాల్లో ప్రతి శుక్రవారం అన్ని విద్యుత్తు మరమ్మతు పనులు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అయినా నేటికీ జూనియర్ లైన్‌మెన్స్ ఆ పనుల్లోకి రానీయకుండా లైన్‌మెన్, ఎల్ఐలు వారిని తమ వెంట తిప్పుకుంటున్నారని పేర్కొన్నారు. దీనిపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి, గ్రామ సచివాలయాల పరిధిలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, ప్రతి శుక్రవారం సచివాలయాల పరిధిలో విద్యుత్తు రిపేర్లు సమస్యలు చూడాలని ఆమె డిమాండ్ చేశారు.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి - అడ్డతీగల : అడ్డతీగల మండలం తుంగమడుగుల పంచాయతీలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా సిడిపిఓ దీప్తి ఆధ్వర్యాన గర్భిణులు, బాలింతలకు పోషకాహారంపై శుక్రవారం అవగాహన కల్పించారు. స్థానికంగా దొరికే చిరుధాన్యాలను ఏ మోతాదులో తీసుకోవాలో, వాటి వల్ల కలిగే పోషకాహారం ఏమిటో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారెడ్డి, సచివాలయం కన్వీనర్ కోటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, సూపర్వైజర్ పావని, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, అన్నవరం పంచాయతీ, చిప్పాడ దివీస్ ఆధ్వర్యంలో రూ.30 లక్షలతో చేపట్టిన పలు అభివద్ధి పనులను ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు శుక్ర వారం ప్రారంభించారు. మహిళా సామాజిక భవనం, పైలపేట, ఎ ర్రయ్యపాలెం లో నిర్మించిన సామాజిక భవనాలను ప్రారంభించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 254 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున దివీస్ సంస్థ సమకూర్చిన ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి దంతులూరి వాసు రాజు, జెడ్పిటిసి గాడు వెంకటప్పడు, సర్పంచ్ ఎం సంతోషికుమారి, ఎంపిటిసి దుర్గాలమ్మ, ఎంపిడిఓ పి వెంకటరమణ, సిఎస్ఆర్ అధికారి సురేష్, నాగరాజు, నరసింహారావు, హరికృష్ణ పాల్గొన్నారు.